గడపగడపకూ..

ప్రచారాన్ని హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

చిగురుమామిడి : గునుకులపల్లిలో బతుకమ్మ ఎత్తుకున్న హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్ కుమార్

జమ్మికుంట : వావిలాల ప్రచారంలో మాట్లాడుతున్న హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

కరీంనగర్ రూరల్ : చేగుర్తిలో జెండాలతో యువకులు

గొల్లపల్లి: రాఘవపట్నం ప్రజాఆశీర్వాద యాత్రలో ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

చొప్పదండిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

సుల్తానాబాద్‌రూరల్ : వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి ప్రచారంలో డప్పు కొడుతున్న కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్

రాజన్నసిరిసిల్ల, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): జిల్లాలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకున్నది. ప్రత్యర్థి పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించడంతో పాటు బీ ఫాంలు ఇవ్వడంతో అభ్యర్థులు గ్రామాగ్రామాన, వాడవాడనా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ దూసుకెళ్తున్నారు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కోనరావుపేట మండల కేంద్రంతోపాటు నిమ్మపల్లి, వెంకట్రావుపేట, శివంగాపల్లి, ఏగ్రాస్‌పూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్మెడ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మల్కపేటలో పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ నాయకులతో సమావేశమై, దిశానిర్దేశం చేశారు. తర్వాత పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.

- వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాసరావు, జాతర గ్రౌండ్‌లో చల్మెడ సతీమణి సునీల, వేములవాడ, వేములవాడ రూరల్ మండలంలోని వట్టెల, లింగంపల్లి, రుద్రవరం, చంద్రగిరి, చందుర్తి మండలం మర్రిగడ్డలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు.
- సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమశాఖ మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు అనేక చోట్ల ప్రచారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మూడో వార్డులో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ జిందం కళ, అన్ని వార్డుల్లో కౌన్సిలర్లు, నాయకులు గడపగడపకూ వెళ్లి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అందజేసి, కేసీఆర్ నాయకత్వంలో అమలుచేసిన, రాబోయే చేపట్టే సంక్షేమ పథకాలను వివరిస్తూ మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు.
- తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లి, మల్లాపూర్‌లో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్పర్సన్ పూసపల్లి సరస్వతి, సిరిసిల్ల మున్సిపల్ 9వ వార్డు పరిధిలోని తుర్కకాశీపల్లె, బాబాజీనగర్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఇన్‌చార్జి బొల్లి రామ్మోహన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గిరాములు ప్రచారంలో పాల్గొన్నారు.
- గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు జగదాంబతండాలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ విజయ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, ఆర్‌బీఎస్ కన్వీనర్ రాజేందర్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్ రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు పాల్గొన్నారు.
- ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు బండలింగంపల్లి, సింగారం, కోరుట్లపేటలో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, వైస్ ఎంపీపీ కదిరె భాస్కర్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, అందె సుభాష్, మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ప్రచారం చేశారు.
- వీర్నపల్లి మండలం బాబాయిచెరువుతండా, మద్దిమల్ల, జవహర్‌నాయక్‌తండాలో కేటీఆర్‌కు మద్దతుగా సర్పంచ్ భూక్యా శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ తులసీరాం, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.
- ముస్తాబాద్ మండలం ఆవునూరులో ఎంపీపీ జనగామ శరత్‌రావు, ఆర్‌బీఎస్ కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావు, రాజేందర్‌రెడ్డి, నాయకులు ఇంటింటా తిరుగుతూ, మంత్రి రామన్నకు మద్దతుగా ప్రచారం చేశారు.
- చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ శనివారం చొప్పదండి పట్టణంలోని పలు డివిజన్లలో విస్తృతంగా ప్రచారం చేశారు. గంగాధర మండలం మధురానగర్‌లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ తనయుడు ప్రతీక్ రావు, ఎమ్మెల్యే తనయుడు దీక్షిత్ బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. మరోపక్క రామడుగు మండల కేంద్రంలో రవిశంకర్ సతీమణి దీవెన కూడా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సాయంత్రం చొప్పదండిలో ఎమ్మెల్యే రవిశంకర్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.
- మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రమసయి బాలకిషన్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ ఇల్లంతకుంట మండల కేంద్రంతోపాటు వల్లంపట్ల, ముస్కానిపేట గ్రామాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

కరీంనగర్ రూరల్ : చేగుర్తి ప్రచారంలో కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్, నాయకులు

కోనరావుపేట : వెంకట్రావుపేట గ్రామంలో వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థికి స్వాగతం పలుకుతున్న మహిళలు

మంథని : బోయినిపేటలో ర్యాలీగా వస్తున్న మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణంలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నినదిస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు

సిరిసిల్ల రూరల్: మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు నేతలు

చేగుర్తి ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ జెండాలతో కళాకారులు

కరీంనగర్ మండలం చేగుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి గంగులకు స్వాగతం పలుకుతున్న మహిళలు

కోల్‌సిటీ : గోదావరిఖని ఎల్‌బీ నగర్‌లో ప్రచారం చేస్తున్న నగర పాలక కో ఆప్షన్ తన్నీం భాను, మహిళలు

పెద్దపల్లి టౌన్: ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి